GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 17 -04-2024 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# గాంధీ కుటుంబంపై బీజేపీ నరేంద్ర మోదీ కక్ష సాధింపు

- దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం
- సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి చార్జిషీట్
- వేధింపులకు, కక్ష సాధింపులకే ఈడి ని వాడుకుంటున్న బిజెపి
- మేమున్నామంటూ దేశమంతా ముక్తకంఠంతో మద్దతు
- కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ధర్నా
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్):**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంపై కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, బిజెపి ప్రభుత్వానికి మంచిది కాదని, ఈడి తీరును రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి చార్జిషీట్ లకు నిరసనగా బీజేపీ కి వ్యతిరేకంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ భారీ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల ఈడి వేధింపులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ  బీజేపీ కి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా కింద కూర్చొని

మిగతా 2లో

# భూ భారతి చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి



రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

భూ భారతి చట్టంపై అధికారులు అవగాహన కల్గి ఉండాలని రైతు సంక్షేమసంఘం కమిషన్ చైర్మన్

2లో



# లీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాయికోడ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ పారితోష్ పంకాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ నందు నమోదు చేయాలని ఫిర్యాదుదారులతో గౌరవంగా మర్యాదగా నడుచుకుంటూ వారికి పోలీసు సేవల పట్ల నమ్మకం కలిగేలా త్వరి తగతిన ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇతర సామాగ్రి పరిశీలించారు. రౌడీషీటర్స్ పై, ల్యాండ్ రాబర్స్ పై నిఘా ఉంచాలి. ఇలాంటి వారి నుండి ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు ఫిర్యాదులు వస్తే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆన్లైన్ బెట్టింగ్, సైబర్ ఫ్రాడ్స్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నైట్ బీట్, పెట్రోలింగ్ అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్ హెచ్ ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, ఎస్సైలు నారాయణ తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

**నాగర్ కర్నూల్, (క్రైమ్ మిర్రర్):** కోదండ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ భవనం లో తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో భూ భారతి చట్టం పై, రెవెన్యూ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఆర్డీవోలు,తాసిల్దార్లు, వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్,రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ 13 నెలల పాటు 18 రాష్ట్రాల చట్టాలను పరిశీలించి రూపొందించిన పటిష్ట చట్టం భూభారతి చట్టమని రైతులకు చెందిన భూముల రికార్డుల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసేలా రూపొందించిన చట్టమని, రెవిన్యూ ఉద్యోగులు రైతులకు చట్టం గురించి పూర్తి అవగాహన కలిగించాలని,ధరణి చట్టంలోని లోపాలన్నిటిని భూ భారతి పరిష్కరిస్తుందని, రెవెన్యూ అధికారుల గౌరవం తిరిగి వచ్చేలా రైతులకు భూమి హక్కులు కల్పించేలా, క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా రూపొందించిన చట్టం భూభారతి చట్టం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అనేక సమావేశాలు నిర్వహించి నివేదికలను పరిశీలించి చేసిన భూభారతి చట్టం సరళీకృతమైనదని,ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఐసి (%చీ×జ%) భూ భారతి సాఫ్ట్ వేర్ ని నిర్వహిస్తుందని వివరించారు. ప్రతి రైతుకు, క్షేత్రస్థాయి అధికారులకు తెలిసేలా తెలుగులోనే భూభారతి చట్టాని రూపొందించడం జరిగిందని భూ భారతి లో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం,రిజిస్ట్రేషన్, %శ్రీ%మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. భూభారతి కీర్తి ప్రతిష్టలు రెవిన్యూ శాఖ కే చెందుతాయని, రెవెన్యూ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అవగాహన సదస్సులలో ప్రజలకు భూ భారతి చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సుల్లో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. భూభారతి కీర్తి ప్రతిష్టలు రెవిన్యూ శాఖ కే చెందుతాయని, రెవెన్యూ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందని గుర్తు చేశారు. నకిలీ విత్తనాల తయారీ వ్యవస్థను రూపుమాపేందుకు జిల్లా కలెక్టర్ కృషి చేయాలని, నకిలీ బి.టి, విత్తనాలు తయారు చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులను వారి నుండి కాపాడాలని అన్నారు. న్యాయవాది,రైతు కమిషన్ సభ్యులు సునీల్, భూభారతిలోని సెక్షన్లను క్షుణ్ణంగా రెవిన్యూ అధికారులకు వివరిస్తూ ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు తేవడానికి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. భూభారతి చట్టంపై అవగాహన కలిగించేందుకు ఏప్రిల్ 17 నుంచి 30 వరకు రోజుకో మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి ,రెవెన్యూ సిబ్బందికి ప్రజలందరికీ తెలిసేలా సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.



## ఉప ముఖ్యమంత్రిని కలిసిన మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గం

**మెదక్ (క్రైమ్ మిర్రర్):** ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను బుధవారం నాడు మర్యాదపూర్వకంగా మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య,మాలల హక్కుల సాధన సమితి నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు నీరుడి కృష్ణ, కమిటీ సభ్యులు నిరుడి విష్ణు, ముద్దంగుల ప్రసాద్ లు కలిశారు. జిల్లా,మండల కేంద్రాలలో అంబేద్కర్ భవనాలు నిర్మించాలని అదేవిధంగా ఏడుపాయల దేవస్థానం వద్ద మాలలకు స్థలాన్ని కేటాయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలను యధావిధి స్థలాలలో పున: ప్రారంభించాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి యధావిధిగా స్థలాల్లో నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల పెంటయ్య, బొమ్మల మైసయ్య, నిరుడి కృష్ణ నిరుడి విష్ణు,ముద్దంగుల ప్రసాద్. తదితరులు ఉన్నారు.

## భూములకు పట్టా పాస్'పుస్తకాలు ఇవ్వండి..!

**నర్సాపూర్ (క్రైమ్ మిర్రర్):** భూములకు పట్టా పాస్ బుక్ ఇవ్వాలని నర్సాపూర్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మద్దతుగా ధర్నా నిర్వహించారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం,సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు మాట్లాడుతూ కొల్చారం మండలం గ్రామంలో 70 సంవత్సరాలుగా తాతలు,తండ్రులు సర్వేనెంబర్ 209లో కబ్జాలో ఉన్న రెవెన్యూ భూమికి పట్టా పాస్'పుస్తకాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసిన భూ పోరాటాలకు అధికారులు స్పందించి 2012లో సర్వే చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చి,నేటి వరకు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు 70 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న భూమికి పట్టా పాస్ బుక్ కావాలని 2002 నుండి సిపిఎం పార్టీ పోరాటాలు చేయడంతో ఏడు మందిపై కేసులు నమోదు చేశారు. 209 సర్వే నెంబర్'లో 93.13 ఎకరాల భూమి ఉందని గ్రామానికి చెందిన 110 కుటుంబాలు వ్యవసాయం చేస్తూ ఏడాదికి రెండు పంటలు తీస్తున్నారని పేర్కొన్నారు. అప్పటినుండి అధికారులు సర్వే చేసినప్పటికీ 8 ట్రాన్స్ఫార్మర్లు 28 బోర్లతో రైతులు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. 2012 సంవత్సరంలో రెవెన్యూ,అటవీశాఖ అధికారులు సర్వే నిర్వహించి పట్టా పాస్ బుక్ ఇస్తామని నేటి వరకు ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులు కాస్తులో, కబ్జాలో ఉన్న భూములకు పట్ట పాస్ బుక్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.




# గాంధీ కుటుంబంపై బీజేపీ నరేంద్ర మోదీ కక్ష సాధింపు

(మొదటి పేజీ తరువాయి)

నిరసన తెలిపారు. మోదీ, బీజేపీ కుట్రపూరిత వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలి అన్నారు. గుజరాత్ లో జరిగిన ఏఐసిసి ప్లీనరీ సమావేశం తరువాత బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతుంటే కాంగ్రెస్ అగ్రనేతలను ఈడి కేసుల పేరుతో వేధింపులు చేస్తూ ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతూ పెరుగుదల చూసి ఓర్వలేక అది నాయకత్వాన్ని ఈడి కేసుల పేరుతో చార్జిషీట్ ల పేరుతో ఇబ్బందులు పెడుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక దేశ స్వతంత్ర్యం కోసం పని చేసిందన్నారు. దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతికి పాల్పడకపోయేదా అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారన్నారు. ఈడి లాంటి సంస్థలను బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను వేధింపులకు కక్ష సాధింపులకే వాడుతుందన్నారు. రాహుల్ గాంధీ సోనియా గాంధీ లను హుస్నాబాద్ కాంగ్రెస్ అండగా ఉందన్నారు. గాంధీ కుటుంబంపై బీజేపీ నరేంద్ర మోదీ కక్ష సాధింపులను ఖండిస్తున్నాం అన్నారు. 85 సంవత్సరాలు ఉన్న సోనియా గాంధీనీ కూడా విచారణ పేరుతో ఇబ్బంది పేడుతు రాక్షస్వతంతో వ్యవహరిస్తున్నారన్నారు. తనేషాహి నై చెలెగి నరేంద్ర మోదీ తనేషాహి అని దేశం మొత్తం గాంధీ కుటుంబానికి సానుభూతి తెలుపుతుందని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించి రాజ్యాంగాన్ని రక్షించాలని నరేంద్ర మోదీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని పార్లమెంట్ లో మాట్లాడుతుంటే అహ్మదాబాద్ సభతో




బిజెపి ఎక్కడ దెబ్బతింటుందో కాంగ్రెస్ ఎక్కడ పెరుగుతుందో అని అధైర్యపరచడానికి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడితే జైల్లో పెట్టండి కానీ కాంగ్రెస్ బలపడుతుంది అన్నప్పుడు ఇలా ఈడి కేసులతో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దేశంలో అనేక మంది నిరవ్ మోదీ లు దేశాన్ని దోచుకుంటే చర్యలు లేవన్నారు. దేశ మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, ఎయిర్పోర్ట్, పోర్టులు, రైల్వేలు అన్ని ఆర్థిక సంస్థలు అదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారని తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన నెహ్రూ కుటుంబం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులను సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దేశంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి కోరుకునే అందరూ ఈ వేధింపులు ఖండిస్తున్నారు అని తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ అధైర్య పడవద్దని వారిని మీ వెంట మేమున్నామని దేశమంతా ముక్తకంఠంతో మద్దతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నేతలు, అనుబంధ సంఘాల నేతలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి తహసీల్దార్ గా వి వెంకటేశ్వర్లు



ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నూతన తహసీల్దార్ గా ఒరుగంటి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఖమ్మం కలెక్టరేట్ ధరణి విభాగంలో తహసీల్దార్ గా పనిచేసి బదిలీపై వచ్చారు. సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా నేలకొండపల్లి మండలం ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మ ండలంలో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## అకాల వర్షంతో దెబ్బతిన్న వరి పంట

ఆందోళనలో రైతులు



సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల మల్లారెడ్డి గూడెం గ్రామంలో మంగళవారం రాత్రి పడిన అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలు..ఈదురుగాలులతో వడగండ్ల వర్షం పడడంతో చేలు నుండి రాలిన వడ్ల గింజలు, రైతన్నలు సుమారు 70 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని. అకాల వర్షం పడడంతో పూర్తిగా నష్టపోయామని తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రైతులు...

## ఆకుకూరలతోనే ఆరోగ్యం



గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలోని అంగన్వాడి పాఠశాలలో పోషణ ఆరోగ్యంలో భాగంగా ఏర్పడిన కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ షమీంబి హాజరై మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ఐరన్. కాల్సియం. విటమిన్ కలిగిన ఆహారం తీసుకోవాలని అన్నారు బిడ్డ పెరుగుదల,బరువు, ఎత్తు విషయంలో తల్లులు తగు శ్రద్ధ వహించాలని,సరైన పోషకాలు అందేలా చూడాలని, బాలామృతం ప్రతి రోజు 100గ్రామ్ లు చిన్నపిల్లలకు పెట్టాలని వివరించారు. తల్లులు పోషకాహారలోపంతో ఉండకూడదు. తినే ఆహారం అన్ని రకాల పోషకాలు ఉండేలా పప్పులు, పాలు, పెరుగు,పండ్లు తీసుకోవాలని తెలిపారు తద్వారా మన శరీరానికి అన్ని రకాల విటమిన్స్, ప్రోటీన్స్, లభించును,బిడ్డకు మొదటి 1000రోజులు చాలా ప్రాముఖ్యత గురించి వివరించారు. వ్యక్తిగత పరిశు భ్రతకు గురించి వివరించారు ఈ సందర్భంగా సామూహిక సీమంతం చేశారు ఈ కార్యక్రమం హెల్త్ సూపర్ వైజర్ డి కరుణ ఆశాలు ఆవుల సుజాత మేకల కళమ్మ,అంగన్వాడీ టీచర్లు సునీత, లక్ష్మి, స్వర్ణలత తల్లులు, గర్భిణీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పెచ్చులూడిపడిన పై కప్పు..!

విద్యార్థినికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు..!

గాయపడిన విద్యార్థినిని పరామర్శించిన డీఈఓ రేణుకా దేవి...!



క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలో పైకప్పు పెచ్చులూడిపడి ఒకటవ తరగతి విద్యార్థికి గాయాలైన సంఘటన వికారాబాద్ జిల్లా, ధారూర్ మండలం,మున్నూరు సోమవారం గ్రామంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే ధారూర్ మండలం, మున్నూరు సోమారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల ఉన్నది. 7వ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో 83 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 6 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ పాఠశాల 1952, 1953 సంవత్సరంలో ఒక గదితో ప్రారంభమై, 1974లో మరికొన్ని అదనపు గదులతో ప్రైమరీ ఆ తర్వాత అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రారంభమైంది.అప్పటి నుంచి ఇప్పటి వరకు పాఠశాలలో కొత్తగా తరగతి గదులు నిర్మించలేదని తెలుస్తుంది. పాఠశాల దాదాపుగా శిథిలావస్థలో కి వెళ్ళింది. ఈమధ్య పాఠశాలకు పెయింట్ వేయడం తో పాటు ఏ ఏసిసి కింద పాఠశాలలో కరెంట్ సౌకర్యం, టాయిలెట్లు, రెండు గదులపై స్లాబ్ లు నిర్మించినట్లు పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి వెల్లడించారు. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం 8 గంటలకు ఎప్పటిలాగే విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ఈ సమయంలో అనుకోకుండా 1వ తరగతి గదిలోని స్లాబ్ లో గల రాడ్డు ఒకటి సన్నగా అవడం తో ఒక్కసారిగా విరిగిపోయింది. పెచ్చులు ఊడి బెంచీలపై పడి అక్కడ నుంచి ఎగిరి విద్యార్థిని శిరీషపై పడడంతో తలపై, చెవి వెనుక భాగంలో, కాళ్లకు తగిలి గాయాలయ్యాయి.సకాలంలో స్పందించిన పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి జిల్లా కేంద్రంలోని శారదా హాస్పిటల్ కి విద్యార్థినిని తీసుకొచ్చి చికిత్స అందించారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థినిని పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి చిన్నారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గాయాలు తప్ప పెద్ద ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో దాదాపుగా ప్రభుత్వ పాఠశాల పరిస్థితి మొత్తం ఇలాగే ఉన్నాయని తెలుస్తుంది. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన తరగతి గదుల్లోనే విద్యార్థులకు చదువులు చెప్పడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన తరగతి గదుల స్థానంలో కొత్త గదులు నిర్మించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రం ప్రారంభం

త్వరలో డిసిసిబి బ్రాంచ్ ప్రారంభోత్సవం%డ% పిఏసిఎస్ భవనానికి శంకుస్థాపన

డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి స్థానిక పి ఎస్ ఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపుర్ మండలం పిఏసిఎస్ జిల్లాలోనే అగ్రగామిగా ఉందన్నారు.త్వరలో మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభోత్సవంతోపాటు పిఏసిఎస్ భవన పునర్నిర్మాణం చేస్తామన్నారు.రాష్ట్రంలో నల్గొండ డిసిసిబి రెండవ స్థానంలో నిలిచిందన్నారు.సకాలంలో రైతులకు పంట రుణాలు,దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు గిట్టుబాటు ధర,ఏకకాలంలో రుణమాఫీ, రైతులకు సన్న వడ్లకు బోనస్ ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ సురేష్ నాయక్,మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు బొడ్డు పెళ్లి గాలయ్య, ముత్యాల అంజయ్య బానోత్ కిషన్ నాయక్,పారిజాత శంకర్ మండల రైతులు మాజీ ఎంపీపీ బుజ్జి, మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి, ,ముద్దంగుల నరసింహ, మునగాల రమణారెడ్డి బిక్షపతి నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు శీను నాయక్, ఉప్పల లింగస్వామి,ఏపూరి సతీష్, అక్బర్ అలీ, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు రెడ్యానాయక్,సిలివేరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం సరితకు సాహితీ మేఖల అభినందనలు



చండూరు, క్రైమ్ మిర్రర్: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటకు చెందిన మహేశ్వరం సరితకు తెలుగు విశ్వవిద్యాలయం లో పి హెచ్ డీ సీటు రావడం పట్ల చండూరు సాహితీ మేఖల సభ్యులు అభినందనలు తెలియజేసారు. తెలుగు విశ్వవిద్యాలయం మంగళవారం రాత్రి పిహెచ్డి విద్యార్థుల వివరాలతో కూడిన ప్రకటన విడుదల చేసింది. కవిరత్న సాహిత్య శిల్ప సమీక్ష అనే శీర్షికతో చండూరు సాహితీ మేఖల వ్యవస్థాపకులైన కవిరత్న అంబటిపూడి వెంకటరత్నం గారి జీవితము రచనలపై పరిశోధన చేయనున్నారు. గతంలో డాక్టరేటు పొందిన ఇడికుడ సచ్చిదానంద గారి కుటుంబంలో నలుగురు డాక్టరేట్లు పొందగా ఇప్పుడు ఆయన భార్య సరితకు పీహెచ్డీ సీటు లభించడం విశేషం. చండూరు సాహితీ మేఖల అధ్యక్షులు అంబటిపూడి సుబ్రహ్మణ్య శాస్త్రి, ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న బిక్షమయ్య, సభ్యులు మద్దోజు సుధీర్ బాబు నిర్మలానందు, చిదానంద, ఎస్.కె మజీద్, డాక్టర్ ఇడికోజు శ్రీనివాసచారి, సభ్యులు పలువురు అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధికి నోచుకోని ఆంజనేయ స్వామి గుడి

**సంస్థాన్ నారాయణపూర్,ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని బాలికల పాఠశాల ఆవరణంలో కొలువైనటువంటి పురాతన ఆంజనేయ స్వామి గుడి దుప దీప నైవేద్యములకు నోచుకోక భక్తులకు దూరంగా ఆంజనేయస్వామి గుడి. ఎంతో పవిత్రత కలిగినటువంటి ఆంజనేయ స్వామి గుడికి గతంలో భక్తులు రద్దీతో కళకళలాడేది. నారాయణపూర్ చౌరస్తా కు అతి సమీపంలో పోలీస్ స్టేషన్ కు దగ్గరగా నిత్యం గుడి ముందర నుండి ఎంతోమంది ప్రయాణిస్తున్న కానీ గుడిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. నారాయణపూర్ గ్రామానికి చెందిన గత చరిత్రలోకి వెళితే సోమనబోయిన జంగమ్మ అనే భక్తురాలు నిత్యం ఆంజనేయ స్వామికి పూజలు చేస్తూ గ్రామ ప్రజలకు అనారోగ్యానికి గురైతే ఆంజనేయస్వామి కాపాడుతుందని జంగమ్మ బొట్టు పెడితే అనారోగ్య సమస్యలు తేరి ఆరోగ్యం బాగుపడుతుందని భక్తులు నమ్మేవారు. అలా 35 సంవత్సరాల పాటు గుడిని చక్కగా ముస్తాబు చేస్తూ దీప దూప నైవేద్యాలు సమర్పిస్తూ ప్రతి సంవత్సరం పౌర్ణమి రోజున మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తూ అన్నదానం చేసేవారు. కాలక్రమేపన సోమనబోయిన జంగమ్మ నిత్యం పూజలు చేస్తూ వృద్ధాప్యంతో అకాల మరణం చెందడంతో కొన్ని రోజులపాటు తన కుటుంబ సభ్యులు సహకారంతో ఆంజనేయ స్వామి పూజలు



అందుకున్నప్పటికీ భక్తుల సహాయ సహకారాలు లేక గుడి అభివృద్ధికి నోచుకోలేకపోయింది. ఇప్పటికైనా గ్రామ ప్రజలు భక్తులు, దాతలు సహకరిస్తే ఆంజనేయ స్వామి గుడిని అభివృద్ధి చేసుకొని గుడిని పునర్నిర్మించి భక్తులకు అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతన్నల కోసం చలి వేంద్రాలను ఏర్పాటు చేసిన టిఆర్ ఫౌండేషన్

**చండూరు, క్రైమ్ మిర్రర్:** మండలంలోని కస్తాల,చండూర్ మున్సిపాలిటీ(అంగడిపేట),గుండ్రపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టిఆర్ ఫౌండేషన్ సహకారంతో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను కస్తాల గ్రామంలో కోడి సుష్మా-వెంకన్న (డిసిసిబి) డైరెక్టర్, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ చేతుల మీదగా గుండ్రపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కుమారి చంద్రిక చేతుల మీదుగా ప్రారంభించారు. బంగారిగడ్డ, పుల్లెంల, కొండాపురం ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో చల్లని త్రాగు నీరుతో చలి వేంద్రాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ మా ఎఫ్ ఎస్ సి ఎస్ కొనుగోలు కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన టి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.భవిష్యత్తులో రైతు కుటుంబాల కోసం మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి)మాట్లాడుతూ నేను కూడా రైతు కుటుంబంలో జన్మించిన రైతు బిడ్డని.రైతులు పడే పడే బాధలను కళ్లారా చూసానని తెలిపారు.రైతులకు చల్లని త్రాగునీరు అందించడం చాలా అవసరం, ఎందుకంటే వేడి వాతావరణంలో వారు చాలా శ్రమపడతారు మరియు నీరు త్రాగడం వారి ఆరోగ్యానికి చాలా ముఖ్యం.చల్లని నీరు త్రాగడం వల్ల వారు వేడిగా ఉండకుండా మరియు శక్తిని కోల్పోకుండా ఉంటారరని అందుకోసమే మండలంలోని అన్ని





ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో చలి వేంద్రాలను ఏర్పాటు చేశామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కుమారి చంద్రిక మాట్లాడుతూ చండూర్ మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చలి వేంద్రాలను ఏర్పాటు చేసిన టిఆర్ ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ ,డైరెక్టర్ కట్ట బిక్షం ,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్వాయి అమరేందర్ రెడ్డి ,శ్రీమతి లక్ష్మీ , బూతరాజు ఫణి ,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి వెంకట్ రెడ్డి , పిన్నింటి నరేందర్ రెడ్డి , నకిరేకంటి లింగస్వామి గౌడ్ ,బూతరాజు శ్రీహరి ,ఇరిగి రామకృష్ణ,రాజు , రఘు గారు ,సైదులు ,రవి , దిలీప్ ,నర్సింహా మరియు రైతులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన ధనసరి సూర్య

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని చెరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జనగం రామ్ చందర్ రావు తల్లి ఇటీవలే అనారోగ్యంతో మరణించగా బుధవారం దశదిన కర్మలకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా అధికార ప్రతినిధి యాణయ్య,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజరి సురేంద్ర బాబు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ హ్యూమన్ రైట్స్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,సిద్ధం శెట్టి వైకుంఠం,పచ్చ శేషగిరి రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి భగవాన్ రెడ్డి,బీసి సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ,మండల యూత్ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్,జిల్లా యూత్ నాయకులు అక్షిత్,బండారి లక్ష్మి,ఎస్సి సెల్ అధ్యక్షుడు పల్లికొండ యాదగిరి,మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ రాజరత్నం మండల ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు బోడ జయరాజ్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.







## ఇందిరమ్మ గృహాలు త్రాగునీటిపై సమీక్ష సమావేశం


**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** ఇందిరమ్మ గృహాలు త్రాగునీటి పై సమీక్ష సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీవో పి దేవేంద్రరావు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణంలో లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాటు జరగకుండా అర్హులైన వారిని గుర్తించాలని ట్రాక్టర్ జెసిపి ఐదు ఎకరాల భూమి టాటా ఏసీ వరి కోత మిషన్ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కలిగి ఉన్న వారికి ఇందిరమ్మ గృహాలకు అర్హులు కారని అన్నారు గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన చోట గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ మోటార్లను లీజుకు తీసుకొని గ్రామానికి అవసరమైన త్రాగునీరు అందించాలని అన్నారు గ్రామపంచాయతీలో అవసరమైన చోట నీళ్ల ట్యాంకర్లతో నీరు అందించవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ మల్లయ్య ఆర్డబ్ల్యూసీ ఏ ఈ ఆనంద్ మండల పశువైద్యాధికారి యాకూబ్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ లు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన

### సుర్వి యాదయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారుడు, శాసనమండలి సభ్యులుగా దాసోజు శ్రవణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పాల్గొన్న తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసమే కృషి చేస్తుంది రైతులు కార్మికులు కర్షకులు వ్యాపారస్తులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందింది ప్రజలు సుఖ సంతోషాలతో జీవించినారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాలన గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురైతున్నారు రాష్ట్ర ప్రజలు వద్దురా నాయన కాంగ్రెస్ పాలన మళ్లీ కెసిఆర్ రావాలి రాష్ట్రం బాగుంటాదని అన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన అంతటి వసంత- కీర్తిశేషులు ఇస్తారి గౌడ్ దంపతుల కుమార్తె దివ్య- శరత్ బాబు దంపతుల వివాహము శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో పాలకూర గిరి, బల్లెం రామస్వామి, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, చిలివేరు అంజయ్య, గునుగంటి రాజు, ఉప్పల నాగరాజు, అంతటి స్వామి గౌడ్, బత్తుల మల్లయ్య, ఉప్పల నరేష్, పెద్దగోని విష్ణు గౌడ్, విడం సాయి కిషోర్, బాలగోని మల్లేష్ గౌడ్, కొండ నవీన్ గౌడ్, ఈసం శివకుమార్, బానోతు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి :** వరికోతలు ప్రారంభం అయి ఇరవై రోజులు గడిచాయని రైతులు దాన్యాన్ని కేంద్రాలలో కుప్పలు తెప్పలుగా పోశారని అయినా ప్రభుత్వం ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిచక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. జిల్లాలో ఇప్పటివరకు సగానికి పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని కానీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల మిల్లర్లు ఆసరాగా చేసుకొని రైతులు ఆరుగాలం పండించిన పంటను 1800 నుండి 2000 లోపు తక్కువధరకు కొనుగోలు చేసి రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు పాక్షికంగా దెబ్బ తిన్నాయని మల్లి అకాల వర్షాలు సంభవిస్తే ఆరబోసిన ధాన్యం కూడా తడిసె ప్రమాదముందని దానివల్ల రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉందని ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి.

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహా



**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** ఈనెల 21 22 తేదీల్లో శంషాబాద్ పట్టణంలో జరిగే ఏఐటిసి రాష్ట్రమసభను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు. శంషాబాద్ లో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర మహాసభల కోసం వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు రావడం జరుగుతుందని మొదట శంషాబాద్ బస్టాండ్ నుండి ర్యాలీగా ఎంఎంఆర్ గార్డెన్ వరకు నిర్వహించడం జరుగుతుంది అనంతరం అక్కడ ఏర్పాటు చేసి సమావేశంలో కార్మికుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు అనంతరం హెూటల్లో రాష్ట్ర ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారుదేశంలోని జార?ండ్ ఒరిస్సా ఛత్తీస్గడ్ బెంగాల్ యూపీ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుండి వలస కార్మికులను హైదరాబాదు చుట్టూ నిర్మాణం అవుతున్న కంపెనీలకు తీసుకొచ్చి వారికి తక్కువ వేతనాలు ఇచ్చి 10 నుండి 14 గంటలు వారితో పని చేయించడం బాధాకరమని ఆయన తీవ్రంగా మండిపడ్డారు వలస కార్మికుల సమస్యలపై రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సును నిర్వహించి భవిష్యత్తులో వారి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా పోరాడుతామని ఆయన తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు వీరి అభివృద్ధి కోసం పనిచేయడం లేదని బోర్డులో అనేక అవకతవకల వల్ల సంక్షేమ నిధులు ఉన్నప్పటికీ వీరి కోసం ఆ నిధులు ఖర్చు చేయడం లేదని ఆయన విమర్శించారు అసలు ఆ సంక్షేమ బోర్డు ఉన్నట్టు కూడా సగం మంది భవన నిర్మాణ కార్మికులకు తెలియదని ఆయన ఆవేదన చెందారు. లేబర్ అధికారులు లేబర్ అడ్డాల దగ్గర అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఈ సంక్షేమ బోర్డు చట్టం దాని యొక్క ప్రాధాన్యతను వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించే అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన నేటికి లేబర్ అడ్డాల దగ్గర సమస్యలు అలాగే ఉన్నాయని ఆయన వాపోయారు భవన నిర్మాణ కార్మికుల శ్రమతోటి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయలు ఆదాయం సమకూరుచున్న ప్రభుత్వాలు మాత్రం వీరి అభివృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయడం లేదని ఆయన మండిపడ్డారు. ఏప్రిల్ 21న 10 గంటలకు శంషాబాద్ బస్టాండు కూడలి నుండి ఎంఎంఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఎంఎంఆర్ గార్డెన్ లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభకు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి రాష్ట్ర సమితి సభ్యుడు నర్రగిరి తదితరులు పాల్గొన్నారు

# అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ

**చౌటుప్పల్ అగ్నిమాపక అధికారి బి శివాజీ**




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** ప్రజలు అప్రమత్తతతో ఉంటే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని చౌటుప్పల్ అగ్నిమాపక శాఖ అధికారి బి శివాజీ అన్నారు. ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకుని బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సాయి నగర్ కాలనీ లోని యాదయ్య అపార్ట్మెంట్ లో నివసించే గృహానీలకు ఇళ్లల్లో సంభవించే గ్యాస్ లీకేజీలు, వాటి నివారణ, వివిధ అగ్నిప్రమాదాల కారకాలు నివారణ ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ప్రజలతో నివారణ చర్యలు కూడా చేయించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి బి శివాజీ మాట్లాడుతూ... అగ్ని ప్రమాదాలు ఎక్కువగా వేసవికాలంలో జరుగుతుంటాయని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా మన ఇళ్లలో వాడే ఎల్పీజీ గ్యాస్ పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, గ్యాస్ లీకేజీని గుర్తించిన వెంటనే అప్రమత్తం అవ్వాలని మహిళలకు సూచించారు. అనంతరం ఫైర్ సిబ్బంది అపార్ట్మెంట్ లలో నివసించే మహిళలకు వంట గదిలో అనుకోని పరిస్థితులలో గ్యాస్ లీక్ అయ్యి సిలిండర్ కు మంటలు వ్యాపించినప్పుడు ఏ విధంగా ఆర్పి వేయాలో వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలతో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చేపట్టే నివారణ చర్యలపై వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అగ్నిమాపక శాఖ అధికారి బి శివాజీ, పి నరహరి, డి నరేష్, జి నాగరాజు, కే రాంబాబు, వి పాండు, బి రమేష్ లు పాల్గొన్నారు.

# నేడు హయత్ నగర్ ఎక్సైజ్ పిఎస్ పరిధిలో వాహనాల వేలం

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను గురువారం ఉదయం వేలం వేయనున్నట్లు సీఐ ధనవంత్ రెడ్డి తెలిపారు. వాహనాలలో జీపు -1, కార్ -1, ఆటో -1, స్కూటర్ -1, మోటర్ సైకిల్లు -2 ఉన్నాయన్నారు. ఈ వేలం చట్ట పరిధిలోని నిబంధనల మేరకు జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని కోరారు. ఈ సమాచారం గురించి తెలుసుకోవడానికి 8712658743 కి ఫోన్ ద్వారా గానీ, నేరుగా గానీ సంప్రదించగలరని సీఐ ధనవంత్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతాన్ని పెంచాలి

**డీఈఓ రమేష్ కుమార్**






**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదును పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోస్టర్ను కార్పొరేట్ స్థాయిలో రూపొందించి అందరిని ఆకట్టుకునేలా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి .కురుమయ్య అడ్మిషన్లు ప్రారంభమైనట్టు వినూత్నంగా రూపొందించిన కరపత్రాన్ని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఉచితంగా బుక్స్, యూనిఫామ్స్, క్వాలిటీ ఎడ్యుకేషన్, డిజిటల్ క్లాస్ రూమ్, ప్యూరీఫైడ్ డ్రింకింగ్ వాటర్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సంస్కారం విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ పోస్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకునేలా రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు కురుమయ్యను డిఇఓ అభినందించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... పాఠశాల స్థాయిలో బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చేయడం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించడం, మన ప్రభుత్వ బడిలో ప్రజలను భాగస్వాములను చేయడం వంటివి కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు చేపట్టాలని ఆయన సూచించారు. నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, రెండు జతల ఉచిత ఏకరూప దుస్తులను అందించడంతోపాటు అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యనందిస్తూ విద్యార్థులకు సంస్కారంతోపాటు విలువలను నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కేవలం ప్రభుత్వ పాఠశాలల పైనే ఉంటుందని, ఆ విధమైన అవగాహన గ్రామస్థాయిలో తల్లిదండ్రులకు కల్పించేందుకు ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి, గుడిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కురుమయ్య, ఏసి రాజశేఖర్ రావు, స్కూల్ గేమ్ కార్యదర్శి పాండు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వాతావరణం మానసిక ఆనందం ఆరోగ్యం

**సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్**

**ఎల్ బి కే షార్ట్ ఫిలిం యాక్షన్ గ్రూఫ్ వీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పకృతి శోభ నీవ్వడమే గాక చూపరులను ఎంతో ఆకట్టుకొని మనసును ఉల్లాసపరుస్తుందని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు ఎల్ బి కే షార్ట్ ఫిలిం యాక్షన్ గ్రూప్రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత సభ్యుల ఆధ్వర్యంలో ఏర్వగూడ గ్రామంలోని జంగన్న పంట పొకాల మధ్యన వన భోజనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనం కలుషితమైన వాతావరణంతో విసుగెత్తిపోతున్న పకృతి ప్రేమికులకుచ్చని పంట పొలాల్లో పక్షులు కనువిందు చేస్తాయని అన్నారు. పూర్వకాలంలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉండేవారని ప్రస్తుతం ఉన్న పకృతి ప్రేమికులు కార్యసాధకులు సమాజానికి ఏదో చేయాలనుకున్న సంకల్పం ఉన్నవాళ్లు ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వారికి మంచి ఆలోచనలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో శివ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి , శ్రీశైలం యాదవ్, మహమ్మద్ గౌస్ బాషా , మహమ్మద్ ఇలియాస్, ఉష, పరమేష్, శివ, భవిత భవ్య భవిత, ధనరాజ్, దత్తు, ముత్యం రాజేష్ గౌడ్, సంజీవ, శివారెడ్డి, పర్వేద రవి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన

**మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య**



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్టోబర్ 2024 నుండి జనవరి 2025 వరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమ పేరును నమోదు చేసుకున్న సభ్యులకు సభ్యత్వకార్డులు మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు కి అందించడమైనది. పార్టీ ఆదేశానుసారం ఈ సభ్యత్వ కార్డులను సభ్యులు అందరికీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొలను వేణుగోపాల్ రెడ్డి,భువనగిరి గిరి పార్లమెంట్ హౌడ్ కమిటీ మెంబర్ శ్రీపతి రాం రెడ్డి,సీనియర్ నాయకుడు కుందారపు యాదయ్య,నారాయణపుర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీళ్ల జంగయ్య, నాయకులు బొల్లెపల్లి భగవంతయ్య, బొడ్డుపల్లి అంజయ్య, గోలి వెంకటేష్, తడక కోటేశ్వర్, సిలువేరు రాజు తదితరులు పాల్గొన్నారు.




# అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ

**చౌటుప్పల్ అగ్నిమాపక అధికారి బి శివా**

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** ప్రజలు అప్రమత్తతతో ఉంటే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని చౌటుప్పల్ అగ్నిమాపక శాఖ అధికారి బి శివాజీ అన్నారు. ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకుని బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక సాయి నగర్ కాలనీ లోని యాదయ్య అపార్ట్మెంట్ లో నివసించే గృహానీలకు ఇళ్లల్లో సంభవించే గ్యాస్ లీకేజీలు, వాటి నివారణ, వివిధ అగ్నిప్రమాదాల కారకాలు నివారణ ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ప్రజలతో నివారణ చర్యలు కూడా చేయించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి బి శివాజీ మాట్లాడుతూ... అగ్ని ప్రమాదాలు ఎక్కువగా వేసవికాలంలో జరుగుతుంటాయని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా మన ఇళ్లలో వాడే ఎల్పీజీ గ్యాస్ పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని, గ్యాస్ లీకేజీని గుర్తించిన వెంటనే అప్రమత్తం అవ్వాలని మహిళలకు సూచించారు. అనంతరం ఫైర్ సిబ్బంది అపార్ట్మెంట్ లలో నివసించే మహిళలకు వంట గదిలో అనుకోని పరిస్థితులలో గ్యాస్ లీక్ అయ్యి సిలిండర్ కు మంటలు వ్యాపించినప్పుడు ఏ విధంగా ఆర్పి వేయాలో వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలతో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చేపట్టే నివారణ చర్యలపై వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అగ్నిమాపక శాఖ అధికారి బి శివాజీ, పి నరహరి, డి నరేష్, జి నాగరాజు, కే రాంబాబు, వి పాండు, బి రమేష్ లు పాల్గొన్నారు..

# అగ్నికి ఆహుతి ఐన మామిడి తోట పరిశీలన

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని ఎర్రపహడ్ గ్రామానికి చెందిన కొలిచెల్మ సోమలింగయ్య, శ్రీనివాస్, ఉపేందర్ ల అగ్నికి ఆహుతి ఐన మామిడి తోటను తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు.ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కోండ్ర రాములు తన వ్యవసాయ భూమిలో ఉన్న పత్తి కట్టెకు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న మా మామిడి తోటకు అంటుకుని సుమారు 65 మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయాయని బాధిత రైతులు తెలిపారు. కాలిపోయిన తోటకు నష్ట పరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, గాజుల వెంకటయ్య, గుగులోత్ కృష్ణ నాయక్,తోనుకునూరి సైదులు గౌడ్, ఎర్రపహాడు గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య, గుండా సోమయ్య, లింగాల వెంకన్న, కొమ్మనబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థ భవనాలకు పై పై పూతలు...!

- శాశ్వతంగా ఉండాలని తెలిసిన ప్రజా సొమ్ము వృధా...!
- కొత్త భవనాలు నిర్మించాల్సిన చోట మరమ్మత్తుల పనులు...!
- వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలో ఈ దుస్థితి...!
- మరమ్మత్తు పనుల పై సర్వత్రా విమర్శలు...!
- అధికారులకు నిధులు ఖర్చు చేయడంపై శ్రద్ధ పక్కా భవనం పై ఎందుకు లేదు...?
- కొత్త భవనాలు నిర్మించి విద్యార్థులకు ఉపయోగంలోకి తేవాలి...!
- అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్న మండల ప్రజలు...!


మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ప్రకాశం


మాజీ ఎంపీటీసీ నవాబ్ పేట్ పద్మనాగ్గిరెడ్డి



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రజాసొమ్ముతో పనులు చేస్తున్నప్పుడు అవి శాశ్వతంగా ఉండేలా చూడాలి.ప్రతి పైసా సద్వినియోగం అయ్యేలా ఖర్చు పెట్టాలి.కానీ వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలో ఆ పరిస్థితి కనిపించడం లేదు.గత 30 ఏండ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ బాలుర బిసి వసతి గృహం అదే 40 ఏండ క్రితం నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరాయి. వాటిని కూల్చి వేసి నూతన భవనాలు నిర్మించాల్సి ఉండగా అధికారులు ఆ దిశగా ఆలోచించడం లేదు.శిథిల భవనాలకు మరమ్మత్తులతో కొత్త పూతలు పూయిస్తూ మమ అనిపిస్తున్నారు. బీసీ వసతి గృహంలో విద్యార్థుల గదులు పగుళ్లు, పెచ్చులూడిపోగా పగుళ్లు వచ్చిన చోట సిమెంట్ పూసి మసి పూసి మారేడు కాయ అన్నట్లుగా పనులు కొనసాగిస్తున్నారు.ఈ మరమ్మత్తుల పనులు చూసిన మండల ప్రజలందరూ కొత్త భవనాలు నిర్మించాల్సి చోట కూలిపోయే భవనాలకే మరమ్మత్తు పనులు చేయించడం పై విమర్శలు చేస్తున్నారు.

### మరమ్మత్తు పనులపై సర్వత్రా విమర్శలు...!

నవాబ్ పేట్ మండలంలో ప్రభుత్వ బీసీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరాయి.బీసీ వసతి గృహంలో గదులు పై నుండి పెచ్చులూడి పడుతున్నాయి.కొత్త భవనాలు నిర్మించాలని పలుమార్లు మండల వాసులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,ఆస్పత్రికి వచ్చే రోగులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ అధికారులు మాత్రం కొత్త భవనం స్థానంలో పెచ్చులుడి పడుతున్న భవనాలకు మరమ్మతు చేస్తున్నారు.రంగులు వేసి అందంగా చేస్తున్నారు. కానీ వీటి వలన ప్రజాధనం వృధా అవడమే కాకుండా ఉపయోగం లేదనే ప్రజల నుండి అభిప్రాయం వినిపిస్తోంది.ఇలాంటి పనులు చేయిస్తున్న అధికారులు వాటి నాణ్యత విషయం కూడా ఆలోచించాలిగా అని మండల వాసులు అంటూన్నారు.

### నిధులు ఖర్చుచేయడం పై ఉన్న శ్రద్ధ...!

గత కొన్ని ఏళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరడం జరిగింది. వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాల్సిన అధికారులు మరమ్మత్తులు చేస్తున్నారు.ఎంతకాలం మన్నికతో ఉంటుందో తెలియక ఆస్పత్రి సిబ్బంది రోగులు బిక్కుమక్కుమంటున్నారు.అధికారులు లోపం కారణంగా ప్రజలకు,విద్యార్థుకు ఏ మాత్రం ఉపయోగపడకుండా పోతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారులకు నిధులు ఖర్చుచేయడంపై ఉన్న శ్రద్ధ పనుల నాణ్యతపై ఉండడం లేదని విమర్శలు వస్తున్నాయి.లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేస్తూ పైపై పూతల్లా తయారయ్యాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజాధనాన్ని వృధా చేయకుండా శిథిలావస్థకు చేరిన భవన స్థానంలో కొత్త వాటిని నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### కొత్త భవనం నిర్పించాలి...!

**నవాబ్ పేట్ ఎంపీటీసీ పద్మనాగిరెడ్డి..!**

కనీస వసతులు లేని అద్దె భవనంలో హాస్టళ్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో వారు చదువుకోలేని దుస్థితి నెలకొందన్నారు. మండలంలో ఆసుపత్రి, బీసీ వసతి గృహం కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి వాటిని మరమ్మతులు చేయడం సరైనది కాదు. కూలిపోయే భవనలకు మరమ్మత్తులు ఎందుకు..? జిల్లా కలెక్టర్ దీనిపై చొరవ చూపి కొత్త భవనాన్ని మంజూరు చేసి నిర్మాణం కొనసాగేలా చూడాలి.

### పాత భవనానికి మరమ్మత్తులు ఎందుకు...?

**నవాబ్ పేట్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ప్రకాశం...!**

కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న బీసీ వసతి గృహం,మరమ్మత్తులు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి వర్షాకాలం వస్తే మళ్లీ కురుస్తుంది.విద్యార్థులకు, వైద్యులకు రోగులకు భద్రత లేని భవనానికి మరమ్మత్తు చేస్తే జరగరానిది జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు.ఎంతకాలం ఉంటుందో తెలియని భవనానికి పైపై పూతలు,పూసి రంగులు వేసి పక్క భవనంగా అప్పజెప్పడం సరైనది కాదు. అధికారులు దీనిపై దృష్టి సాధించి నూతన భవనాన్ని నిర్మించాలి.





## యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

- డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు జన్మదిన వేడుకలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఉప్పల లింగస్వామి, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మాజీ ఎంపీపీ బుజ్జి, కిషన్ నాయక్, బిక్షపతి నాయక్, కుక్కల నరసింహ, లోడె రఘు, ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు, శిఖలమెట్ల సాయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలోని సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు వస్తున్నందున కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. తేమశాతం కలిగిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు చేసి మిల్లర్లకు తరలించాలని తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో ఏడీ బాలకృష్ణ ,ఏఈవో జానయ్య,పసుల అశోక్ యాదవ్, లింగారెడ్డి సెంటర్ నిర్వాహకురాలు బండపల్లి గీత రైతులు పాల్గొన్నారు .



# ఆది యాదగిరి మరణం సీపీఐ పార్టీకి తీరాని లోటు



గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన ఆది యాదగిరి 90 (వయసు) సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందారు యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు సిపిఐ జనగాం జిల్లా కార్యదర్శి ఎక్స్ ఎమ్మెల్యే రాజారెడ్డి లు అనంతారం గ్రామంలో యాదగిరి ప్రార్థయ దేవం పై పుష్పగుచ్చము ఎర్ర జెండా కప్పి నివాళి అర్పించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఎజెండగా ఎంచుకొని కూలి సంఘాలను ఏర్పడుతూ విద్యార్థి సంఘాలను యువజన సంఘాలను మహిళా సంఘాలను ఏర్పాటుచేసి రెండు పర్యాయాలు సిపిఐ సర్పంచ్ గెలిపించడంలో ఈయన పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కి హరిచంద్ర యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుల కుసుమన్ హరిచంద్ర ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చెక్క వెంకటేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి గుండాల మండల సిపిఐ కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మండల కార్యవర్గ సభ్యులు జి మోహన్ రెడ్డి కొమురయ్య చంద్రయ్య పడకండి సత్యనారాయణ చారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలబడి బాట కార్యక్రమం

గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మరియు పాచిల్ల గ్రామాల్లో బడిబాట. గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఈ రోజు గుండాల మరియు పాచిల్ల గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పాఠశాల లోని వసతులను వివరించి, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అవగాహన కల్పించారు. పాచిల్ల ప్రాథమిక పాఠశాలకు కూడా వెళ్లి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.




# సుబ్లేడు ఎం వెంకటాయపాలెంలను మండలాలుగా ప్రకటించాలి

- సుబ్లేడు మండలానికి జర్నలిస్ట్ సోయాబుల్లా ఖాన్ పేరు పెట్టాలి
- తెలంగాణ జన సమితి పార్టీ డిమాండ్




ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో సుబ్లేడు ఎం వెంకటాయపాలెంలను మండలాలుగా ప్రకటించాలని తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఖానాపురంలో నూర్ రెసిడెన్సీ లో తెలంగాణ జన సమితి నేతల మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు జిల్లా అధ్యక్షులు సర్దార్ హుస్సేన్ ఖమ్మం నగర అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ నాగేశ్వరావు షేక్, మహబూబ్ బాషా లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమాన్ని నడిపించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి తన మేధాశక్తితో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన నాటి జేసీసీ ఛైర్మన్ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ సార్ ను కేబినెట్ లోకి తీసుకొని విద్యాశాఖ ఇవ్వాలన్నారు.ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను పోలీసులు కాల్చి చంపుతున్నారు.కేంద్రం ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి అమాయక గిరిజనులు మావోలను కాల్చి చంపటం ఆపి వారి ప్రాణాలు కాపాడాలన్నారు.ఆదివాసులను అడవి నుంచి తరిమేసి అక్కడున్న ఖనిజ సంపదను దోచుకునేందుకు కుట్ర లో భాగమే ఆపరేషన్ కగార్ అని అన్నారు. ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీ అన్ని మండలాల గ్రామాల్లో విస్తరిస్తున్నామని అన్ని మండల కమిటీలు పూర్తయినయని తెలిపారు. పార్టీకి సంబంధం లేని వారు టీజేఎస్ పార్టీ కన్వీనర్ గా చెప్పుకుంటున్నారని అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్ నేలకొండపల్లి మండలం అధ్యక్షుడు వాసం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నా భూమినీ ఆక్రమించారు నా భూమిని నాకు ఇప్పించండి: రిటైర్డ్ ఆర్మీ



క్రైమ్ మిర్రర్ షాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో ని చందన వెళ్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబర్ 190/300/4 లో గల 5 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం రిటైర్ ఆర్మీకి చెందిన రెడ్డయ్య అనే వ్యక్తికి 2005 లో కేటాయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చందనవెళ్లి, హైదరాబాద్ భూములను ప్రైవేటు పరం చేయడంతో అందులో భాగంగానే రెడ్డయ్య (రిటైర్ ఆర్మీ) వ్యక్తి యొక్క భూమిని కూడా తీసుకోవడం జరిగింది కానీ ఆయనకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదు. అందుకుగాను ఆయన తన భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు నిన్న సాయంత్రం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన పొలంలో జెసిపితో చదును చేయిస్తున్న సందర్భంలో అతను వెళ్లి అడ్డుకోగా వాళ్ళు వెళ్లిపోయినట్టు తెలిపారు

**ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...**

తను రిటైర్ ఆర్మీ అని తనకు ప్రభుత్వం రిటైర్మెంట్ తర్వాత 5 ఎకరాల భూమిని కేటాయించిందని అది చందన వెళ్లి రెవెన్యూ పరిధిలో ఉన్న 190/300/4 వ సర్వే నెంబర్లు ఐదు ఎకరాలను కేటాయించినట్లు తనకు ఎమ్మార్వో ఆర్డర్ కాపీని కూడా చూపించాడు. కానీ ఇప్పుడు టీజీఐఐసీ వాళ్లు వచ్చి ఈ భూమి కంపెనీ కొన్నదని చెప్పి తనను రానివ్వడం లేదని ఆయన మీడియా ముఖంగా తెలిపారు. దయచేసి నా భూమి నాకు ఇప్పించగలరు అని లేదా దానికి రావలసిన నష్టపరిహారాన్నీ అయినా చెల్లించవలసిందిగా ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మరియు డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కోరారు. లేని పక్షంలో నేను నా కుటుంబ సభ్యులు ఈ భూమిలోనే చనిపోతామని తెలిపాడు. నేనొక రిటైర్ ఆర్మీ ని నాకు ఎలాంటి భూమి లేదు దీనిని నమ్ముకొని ఉన్నాను అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చందన వెళ్లి, హైదరాబాద్ భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్ ఐఐసీ కేటాయించిన సమయంలో భూములు లేని వారికి కూడా భూమి రాసి నష్టపరిహారం వాళ్లకు చెల్లించారని భూమి ఉన్నవారికి మాత్రం మొండి చెయ్యి చూయించారని ఆయన వాపోయారు ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగిన నష్ట పరిహారం వస్తుంది అని చెప్పడమే తప్ప ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా అందలేదని తన కుటుంబం ఎలా కొనసాగాలో తనకు అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తన భూమికి రావలసిన నష్టపరిహారాన్ని అందించాలని లేదా తన భూమిని తనకు ఇప్పించాలని ఆయన రాష్ట్ర నాయకులను కోరుతున్నారు.

# ఐకేపీ సెంటర్ లలో సేకరించిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు చేర్చాలి

**ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 16: చిలప్ చేడ్ మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పంటలు కోతకొచ్చిన సందర్భంగా కొనుగోలు కేంద్రాలను వారికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా మద్దతు ధర రైతులకు నేరుగా అందే అవకాశం ఉంది కాబట్టి రైతులు తమ పంట ధాన్యాన్ని సెంటర్ లోకి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వడ్లకి ధర రూ ?.2,320 రెండు వేల మూడు వందల ఇరవై రూపాయలు, సన్న వడ్ల కు ?.500 ఐదు వందల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అకాల వర్షం ఈదురు గాలుల వల్ల పంటకు అనేక రకాల వైరస్ బారినపడి సరైన దిగుబడిరాక రైతులు నష్టపోయినటువంటి సందర్భంలో, ప్రభుత్వం సేకరించినటువంటి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు చేరవేయాలని ఆమె అన్నారు. చిలప్ చెడ్ మండలంలోని సోమ్లా తాండా, సోమక్కపేట, రాందాస్ గూడ, శీలాంపల్లి, ఫైజాబాద్, బండ పోతుగల్, అజ్జమర్రి, గంగారం, జగ్గంపేట గ్రామాల్లో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ ధర్మారెడ్డి, వైస్ ఛైర్మన్ రాంచెంద్రారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు బిక్షపతి, లక్ష్మణ్, యాదగిరి, ముకుంద్ రెడ్డి, దుర్గా రెడ్డి, నాయకులు మధుసూధన్ రెడ్డి, ఎంపీ విఠల్, షఫీ, అశోక్ రెడ్డి, సంగాగౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తహసీల్ దార్, వ్యవసాయ క్షేత్ర అధికారి రాజశేఖర్, ఏపీఎం శ్యాం, తదితరులు పాల్గొన్నారు.